క్లుప్తంగా

నేడు ధన్వంతరి హోమం


ధన్వంతరి

పాయకరావుపేట: శ్రీప్రకాష్ ఆయుర్వేద ఆస్పత్రిలో ఆయుర్వేద మూల పురుషుడు ధన్వంతరి జయంతి, జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా సర్వజనుల ఆరోగ్యం సుభిక్షంగా ఉండాలని శుక్రవారం ధన్వంతరి హోమం నిర్వహించనున్నట్లు శ్రీ ప్రకాష్ ఆయుష్ చారిటబుల్ అండ్ రీసెర్చ్ ట్రస్ట్ ఫౌండర్ ట్రస్టీ సీహెచ్‌వీకే నరసింహారావు గురువారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయుర్వేద వైద్య రంగంలో విశిష్ట సేవలందించిన కేరళలోని పూంతొట్టం అయుర్వేదాశ్రమ్ ఫౌండర్, మెడికల్ డైరెక్టర్ డా.పీఎంఎస్ రవీంద్రనాథ్, తమిళనాడు కోయంబత్తూర్‌లోని సాయిగ్రామ్ ఆయుర్వేద హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డా.ఆలపాటి రాజేంద్రప్రసాద్‌లు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం


విద్యార్థులకు ఆర్థిక సాయం అందించిన తాడి ప్రకాష్ రత్నం

పాయకరావుపేట: మండలంలోని గుంటపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో పేద విద్యార్థులకు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఆస్పత్రి వైద్యుడు తాడి ప్రకాష్‌రత్నం గురువారం ఆర్థిక సాయం అందించారు. ఆరుగురు విద్యార్థులకు చెరో రూ.వెయ్యి చొప్పున సాయం చేశారు. ప్రతిభ గల విద్యార్థులను చదువులో మరింతగా ప్రోత్సహించేందుకు ఈ సాయం చేసినట్లు ఆయన తెలిపారు.

ఘనంగా గౌరీ పరమేశ్వరుల నిలుపు ఉత్సవం

మునగపాక: మండలంలోని వాడ్రాపల్లిలో బుధవారం రాత్రి గౌరీ పరమేశ్వరుల నిలుపు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గౌరీ పరమేశ్వరులను గ్రామంలో డప్పు వాయిద్యాల నడుమ ఊరేగించారు. అనంతరం ఆలయంలో విగ్రహాలను ప్రజల దర్శనార్థం ఉంచారు.ఈ సందర్భంగా గ్రామస్తులు గౌరీ పరమేశ్వరులను దర్శించుకొని పూజలు చేశారు.

గంగాదేవిపేటలో సీఐ పర్యటన

మునగపాక: మండలంలోని గంగాదేవిపేటలో గురువారం యలమంచిలి సీఐ గఫూర్ పర్యటించారు. గ్రామంలోని చెరువును కొంతమంది ఆక్రమించి పాకలు నిర్మించుకున్నారంటూ అందిన ఫిర్యాదులో భాగంగా ఆయన సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించారు. దీనికి తోడు బుధవారం మునగపాకలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఆక్రమణలకు సంబంధించిన పాకలు తొలగించట్లేదంటూ జేసీ జాహ్నవికి ఫిర్యాదు అందింది. ఈ మేరకు గఫూర్ తన సిబ్బందితో కలిసి వివాదాస్పద చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు. నివేదిక రూపొందించి ఉన్నతాధికారులకు పంపనున్నట్లు పేర్కొన్నారు.

డీఎల్ పురంలో వ్యక్తి ఆత్మహత్య


ఆత్మహత్య చేసుకున్న సింహాచలం

నక్కపల్లి: మండలంలోని డీఎల్ పురంలో పెద్దాడ సింహాచలం(35) ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్‌ఐ విభీషణరావు గురువారం తెలిపారు. వివరాలు. మృతుడు తుని మండలం లోవ కొత్తూరుకు చెందిన మహిళతో గత 15 ఏళ్లగా కలిసి ఉంటున్నాడు. వీరికి 12 ఏళ్ల కుమార్తె ఉంది. సింహాచలం మద్యానికి బానిస కావడంతో ఆమె అతన్ని దూరంపెట్టింది. ఈ నేపథ్యంలో మనస్తాపానికి గురైన సింహాచలం గురువారం వేకువ జాము సమయంలో తను నివసిస్తున్న పాకలో ఉరేసుకుని, ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్‌ఐ తెలిపారు. దీనిపై అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

శ్మశానవాటికలో శివుని విగ్రహం

కోటవురట్ల: పాములవాకలోని హిందూ శ్మశానవాటికలో శివుడి విగ్రహాన్ని మాజీ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కూలీల సహకారంతో శివుని విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజల ముందుకు అభివృద్ధి, సంక్షేమం

- సచివాలయాల పరిధిలో ఘనంగా 'వై ఏపీ నీడ్స్ జగన్'
- సంక్షేమ లబ్ధి వివరాలతో ఫ్లెక్సీ, పార్టీ జెండా ఆవిష్కరణలు


పూడిమడక సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు


గ్రామంలో సంక్షేమ లబ్ధి ఫ్లెక్సీని ఆవిష్కరించిన చిక్కాల రామారావు


షేకిళ్లపాలెంలో పార్టీ జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ బోదెపు గోవింద్, కొల్లి త్రినాథ్ తదితరులు


మామిడివాడలో శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు


సంక్షేమ పథకాల ఫ్లెక్సీ ఆవిష్కరణ

పాయకరావుపేట: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేశారని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు కొనియాడారు. మండలంలోని పాల్మన్‌పేట గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ఎన్ని పార్టీలు ఏకమైనా సరే రానున్న ఎన్నికల్లో మళ్లీ జగన్ సీఎం కావడం తథ్యమన్నారు. అంతకుముందు గ్రామానికి సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా విడుదలైన 24 కోట్లు రూపాయల నిధుల్ని ఎలా వినియోగించిందీ తెలిసేలా ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, జెడ్పీటీసీ లంక సూరిబాబు, ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, పాయకరావుపేట పీఏసీఎస్ చైర్మన్ దేవవరపు రాజేష్ ఖన్నా, గ్రామ సర్పంచ్ కోడ కోటేశ్వరరావు, ఎంపీటీసీ మోసా మహంకాళమ్మ, వైస్ ఎంపీపీ పల్లేల స్వామి, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపల్లి శ్రీను, మండల ప్రత్యేక అధికారి సీహెచ్ లచ్చన్న, ఎంపీడీవో ఎ.సాంబశివరావు, ఈవోపీఆర్‌డీ జె.చంద్రశేఖర్, పీఆర్ ఏఈ కచేరీ పాల్గొన్నారు.

అచ్యుతాపురం(అనకాపల్లి): రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు అన్నారు. అచ్యుతాపురం మండలంలోని పూడిమడకలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. సంక్షేమ ప్రభుత్వం మళ్లీ రావాలంటే జగన్‌కి మద్దతుగా నిలవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ లాలం రాంబాబు, ఎంపీపీ భర్త కోన బుజ్జి, సర్పంచ్ చేపల సుహాసిని పాల్గొన్నారు.

నక్కపల్లి: మండలంలోని దేవవరంలో ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు జగనే కావాలంటే? కార్యక్రమం ఘనంగా మొదలయింది. పార్టీ మండల అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి, జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, సర్పంచ్ రాఘవకుమారి నర్సింహమూర్తిలు ప్రారంభిస్తూ జగనన్న ప్రభుత్వంలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని గణాంకాలతో సహా వివరించారు. ఈ వివరాలతో రూపొందించిన ఫ్లెక్సీలను ఆవిష్కరించారు. గ్రామంలో డీబీటీ, నాన్‌డీబీటీ పథకాల రూపంలో సుమారు రూ.30 కోట్ల మేర ప్రయోజనం దక్కిందన్నారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు, పొడగట్ల పాపారావు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు లొడగల చంద్రరావు, మాజీ ఎంపీటీసీలు గొర్ల నర్సింహమూర్తి, దండు బలరామరాజు, ఉప సర్పంచ్ వేగేశ్న చంటిరాజు, జేసీఎస్ కన్వీనర్ వియ్యపు శ్రీను, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ సత్యనారాయణ, పార్టీ నాయకులు అంగరాజు పెదరాము తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లి: కుల, మత, పార్టీ వ్యత్యాసాలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించిన జగనన్నే మళ్లీ సీఎం కావాలని జెడ్పీటీసీ ధూళి నాగరాజు, ఎంపీపీ జి.శిరీషశ్రీనుబాబు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్ అన్నారు. మామిడివాడ సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మామిడివాడ సచివాలయం పరిధిలో రూ.3 కోట్ల 49 లక్షల 41వేలతో పలు అభివృద్ధి పనులు జరిగాయన్నారు. మరో రూ.46 కోట్లతో సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరాయన్నారు. సంక్షేమం, అభివృద్ధి చూసి జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. ఎంపీడీవో కె.ఎస్.కొండలరావు, ఈవోపీఆర్డీ రాజు, సర్పంచ్ అప్పలనర్స, నాయకులు నానేపల్లి సాయివరప్రసాద్, నెట్టెం సత్యన్నారాయణ, ఎస్.సన్యాసిరావు పాల్గొన్నారు.

మునగపాక: సీఎం జగన్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు తెలిపారు. మండలంలోని తోటాడ సచివాలయ ప్రాంగణంలో ప్రభుత్వ లబ్ధి వివరాల ఫ్లెక్సీని ఆవిష్కరించారు. నాలుగున్నరేళ్ల కాలంలో జరిగిన లబ్ధిని ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాల్సిందిగా వలంటీర్లు, కన్వీనర్లు, గృహ సారథులను సూచించారు. అనంతరం తోటాడ సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ జెండాను పార్టీ శ్రేణులంతా కలిసి అవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు, ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ బోజా లక్ష్మీ శ్రీనివాసరావు, మూలపేట సర్పంచ్ భీశెట్టి గంగప్పలనాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొడ్డేడ చెల్లయ్యనాయుడు పాల్గొన్నారు.

కోటవురట్ల: ప్రస్తుతం అందుతున్న సంక్షేమం మరింత అద్భుతంగా కొనసాగాలంటే మళ్లీ జగనే సీఎం కావాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్ఎస్ సీతారామరాజు అన్నారు. చౌడువాడ గ్రామంలో కార్యక్రమాన్ని ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. సీతారామరాజు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఇచ్చిన అన్ని హామీలన్నింటినీ నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. జెడ్పీటీసీ ఉమాదేవి మాట్లాడుతూ ఈ సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ జగనే సీఎం కావాలన్నారు. మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, సర్పంచులు శానాపతి గోపాలకృష్ణ, చీకట్ల జగదీష్, నాయకులు సత్యనారాయణ, ఎస్.వి.రమణమూర్తి, ఈశ్వరరావులు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం: రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో దార్లపూడి సచివాలయం–1లో రూ.4 కోట్ల 69 లక్షల 459లు అందజేసినట్లు ఎంపీడీవో రామచంద్రమూర్తి తెలిపారు. దార్లపూడి సచివాలయం–1లో రాష్ట్రానికి ఎందుకు జగనే కావాలంటే? కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఇప్పటి వరకు అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫ్లెక్సీని ఎంపీడీవో అధికారుల బృందం అవిష్కరించింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా అందించామని, వలంటీర్లు అర్హుల ఇంటికి వెళ్లి మరీ దరఖాస్తు చేయించి, లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. ఈవోపీఆర్డీ సత్యనాయణ, పంచాయితీ కార్యదర్శి రమేష్‌బాబు, గృహనిర్మాణశాఖ ఏఈ ప్రసాద్, ఇరిగేషన్ ఏఈ చిన్నారావు, నాయకులు పొలిశెట్టి పెద ఈశ్వరరావు పాల్గొన్నారు.

యలమంచిలి(అనకాపల్లి రూరల్): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సుపరిపాలనను ప్రజలంతా గుర్తించాలని ఎంపీపీ బోదెపు గోవింద్, పట్టణ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్యదొర, కొల్లి త్రినాథ్ కోరారు. యలమంచిలి పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ, మండలంలోని షేకిళ్లపాలెం గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఆయా వార్డు, గ్రామ సచివాలయాల పరిధిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఏ మేరకు నిధులు వెచ్చించారో తెలిపేలా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యలమంచిలి మున్సిపల్ కమిషనర్ కేవీ కొండలరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ అర్రెపు సత్య గుప్తా, వార్డు కౌన్సిలర్లు దాసరి కుమార్, తుమ్మపాల శ్రీనివాసరావు, గొర్లి వెంకట్, చిరంజీవి, గణేష్, మైచర్ల కిరణ్, ప్రగడ రమణ, కోడిగుడ్డు రమణ, గోకివాడ నాయుడు, శేఖర్‌బాబు పాల్గొన్నారు.


ఎన్టీఆర్ కాలనీలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బొద్దపు ఎర్రయ్యదొర


దేవవరంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు


తోటాడ సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం


చౌడువాడలో సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు


సంక్షేమ లబ్ధి వివరాల ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న అధికారులు

సీఎం జగన్‌తోనే సామాజిక న్యాయం


వైఎస్సార్‌సీపీ శ్రేణులతో జిల్లా అధ్యక్షుడు ప్రసాద్

మునగపాక: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతుందని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. అనకాపల్లిలో గురువారం నిర్వహించిన సామాజిక సాధికార బస్సుయాత్రకు ఘన స్వాగతం పలికేందుకు బొడ్డేడ ప్రసాద్ సారథ్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడంతోపాటు, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జగన్ సీఎంగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించేందుకే ఈ బస్సు యాత్ర చేపట్టినట్లు వెల్లడించారు. ప్రజలంతా జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా గెలిపించుకోవాల్సిన అవసరం అందరిపైనా ఉందన్నారు. ప్రతిపక్ష పార్టీలకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. జై జగన్.. జైజై జగన్ అంటూ నినదిస్తూ బైక్‌లపై ర్యాలీగా వెళ్లారు. పలువురు పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

మున్సిపల్ సమావేశంలో చైర్‌పర్సన్ రమాకుమారి


సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి

యలమంచిలి(అనకాపల్లి రూరల్): అధికారులు, పాలకవర్గం సమన్వయంతో పనిచేసి యలమంచిలి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి తెలిపారు. గురువారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో చైర్‌పర్సన్ అధ్యక్షత కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో మొత్తం 29 అంశాలు ప్రతిపాదనకు వచ్చాయి. అజెండాలోని అంశాలన్నింటికీ ఆమోదం తెలిపారు. తమ గ్రామానికి సమీపంలో నీటిపారుదల శాఖ స్థలంలో లేఅవుట్లు వేసి అమ్ముకుంటున్నారని, దీనిపై ఫిర్యాదు చేసినా సంబంధిత టీపీవో, సిబ్బంది పట్టించుకోలేదని కట్టుపాలెం వార్డు కౌన్సిలర్ రాపేటి సంతోష్ ఆరోపించారు. విద్యుత్తు శాఖకు సంబంధించిన సమస్యలను ఏఈ దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరించడంలేదని సభ్యుడు మరిణేశ్వరావు ప్రస్తావించారు. ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంకు బ్రాంచి కార్యాలయం దిగువన ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణం వలన సమీపంలో ఉన్న కళాశాల బాలికల వసతి గృహంలో ఉన్న బాలికలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని మున్సిపల్ వైస్ చైర్మన్ అర్రెపు గుప్తా సమావేశం దృష్టికి తెచ్చారు. పట్టణంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని కొందరు సభ్యులు లేవనెత్తారు.వీటి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని కోరారు. 26 సాధారణ అంశాలతో పాటు టేబుల్ అజెండాలోని 3 అంశాలకి సభ్యులు ఆమోదం తెలిపారు. పట్టణంలో 13 ప్రదేశాల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఏర్పాటుకు అవసరమైన స్థలాలు కేటాయించాలన్న పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడి దరఖాస్తుకు కౌన్సిల్ ఆమోదముద్ర వేసింది.

మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వర్రావు గుప్తా, మున్సిపల్ కమిషనర్ కొండలరావు, మేనేజర్ ప్రభాకరరావు, డీఈఈ వీరయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, తహసీల్దార్ రాణీ అమ్మాజీ, ఓగిబోయిన చిరంజీవి, మజ్జి రామకృష్ణ పలువురు వార్డు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు


గ్రంథాలయ వారోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న అభివృద్ధి కమిటీ సభ్యులు

పాయకరావుపేట: ఈ నెల 14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించనున్నట్లు గ్రంథాలయాధికారి వామాల లక్ష్మణరావు తెలిపారు. 56వ గ్రంథాలయ వారోత్సవాలు 14 నుండి 20 వరకు కొనసాగుతాయన్నారు. వారం రోజుల పాటు విద్యార్థులకు ఆటలు, వ్యక్తృత్వ, క్విజ్, చిత్రలేఖనం, వ్యాసరచన, తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వారోత్సవాల గోడపత్రికలను విడుదల చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, విశ్రాంత ఉద్యోగులు, పాఠకులు పాల్గొన్నారు.

మునగపాక: ఈ నెల 14 నుంచి 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు గణపర్తి గ్రంథాలయాధికారి లంబా అప్పలనరసమ్మ గురువారం తెలిపారు. వారం రోజుల పాటు గ్రంథాలయంలో పలు కార్యక్రమాలు జరపనున్నట్లు పేర్కొన్నారు. ఏటా మాదిరి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఈ ఏడాది కూడా అందరి సహకారంతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అప్పలనరసమ్మ కోరారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం జయలక్ష్మి పాల్గొన్నారు.

కోటవురట్ల: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు కోరారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు సంబంధించిన కరపత్రికను గురువారం ఆయన ఆవిష్కరించారు. ఇన్‌చార్జి గ్రంథాలయాధికారి అప్పలనాయుడు మాట్లాడుతూ ఈ నెల 14న వారోత్సవాల ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు నెహ్రూ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీ, 15న చిత్రలేఖనం, 16న గ్రంథాలయ ఉద్యమ నాయకుల సంస్మరణ, క్విజ్ పోటీ ఉంటుందన్నారు. 17న పుస్తక ప్రదర్శన, గ్రంథాలయాలు వాటి ఉపయోగాలపై వ్యాసరచన పోటీ, 18న వక్తృత్వ పోటీ, 19న మహిళా దినోత్సవం, రంగవల్లికల పోటీలు నిర్వహిస్తామన్నారు. 20న మాస్ రీడింగ్, వారోత్సవాల ముగింపు సభ నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎంగా గెలిపిద్దాం

సచివాలయంలో రాత్రి బస చేసిన వైఎస్సార్‌సీపీ నాయకులు


సచివాలయంలో రాత్రి బస చేసిన పార్టీ మండల అధ్యక్షుడు తదితరులు

నక్కపల్లి: సీఎం జగన్‌ను మళ్లీ గెలిపించుకోవాలని ప్రజలను అడిగే ధైర్యాన్ని తమ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే తమకు ఇచ్చాయని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. గురువారం రాత్రి ఆయన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమంలో భాగంగా దేవవరం సచివాలయంలో గ్రామస్తులతో సమావేశమయ్యారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేయడం వల్లే తామంతా ప్రజల్లోకి ధైర్యంగా వెళ్తున్నామన్నారు. ఎన్నికలలోగా పెండింగ్ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానన్నారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి, సర్పంచ్ గొర్ల రాఘవకుమారి నర్సింహమూర్తి, మాజీ ఎంపీటీసీలు దండు బలరామరాజు, మండల కో ఆప్షన్ సభ్యుడు లొడగల చంద్రరావు, పార్టీ నాయకులు అంగరాజు రామరాజు, జి.బాబూరావు, కర్రి చినఅబ్బాయి, దివాణం తదితరులు సచివాలయంలో రాత్రి బస చేశారు.

బస్సుయాత్రకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు


బస్సు యాత్రకు వెళ్తున్న రాంబిల్లి నాయకులు, కార్యకర్తలు

రాంబిల్లి: అనకాపల్లిలో గురువారం నిర్వహించిన సామాజిక సాధికార బస్సుయాత్రకు రాంబిల్లి మండలం వైఎస్సార్‌సీపీ కేడర్ తరలివెళ్లింది. వైఎస్సార్‌సీపీ నాయకులు ఉప్పలూరి నాయుడు, నగిరెడ్డి వెంకటరమణ జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా వెళ్లారు. ఈ ర్యాలీ అచ్యుతాపురం, మునగపాక మండలాల మీదుగా అనకాపల్లి చేరుకున్నట్లు నాయుడు తెలిపారు.

పీఏసీఎస్ అభివృద్ధికి కృషి


రామారావును అభినందిస్తున్న నాయికులు

రాంబిల్లి: దిమిలి పీఏసీఎస్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని సంబంధిత పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ సిరసపల్లి రామారావు అన్నారు. గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. రామారావుతో పాటు సభ్యులుగా కర్రి రాము, రాయవరపు వీరాస్వామిలు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే యూవీ రమణమూర్తిరాజు(కన్నబాబు), డీసీసీబీ మాజీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమారవర్మ(తేజ)లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్‌వీ సూర్యనారాయణ, పీఏసీఎస్ సీఈవో లోవరాజు, దిమిలి సర్పంచ్ బంగారు చిలుకు, ఉప సర్పంచ్ నగిరెడ్డి మురళీకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు ద్వారపురెడ్డి గోవిందరావు, నందవరపు రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం


స్వామివారిని సన్నిధిలో రామకృష్ణ తదితరులు

నక్కపల్లి: మండలంలో చినరామభద్రపురం గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవ కార్యక్రమాలు గురువారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి ఆలయంలో ఆంజనేయ హోమం, స్వామివారికి తమలపాకులతో పూజలు, పంచామృతాభిషేకం నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలనుంచి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన భజన బృందాలతో ఏకాహం నిర్వహించారు. స్వామివారిని ఏపీ పట్టణ ఆర్థిక, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ వీసం రామకృష్ణ, పాయకరావుపేట ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు, మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ, మండల టీడీపీ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ ఎంపీటీసీ దండు బలరామరాజు, ఉపసర్పంచ్ వేగేశ్న చంటి, గుంటపల్లి ఎంపీటీసీ పల్లేల లచ్చబాబు, పి.రాజారావు, వైఎస్సార్‌సిపి నాయకులు రమేష్‌బాబు తదితరులు దర్శించుకున్నారు.